కథానిక

ఎదురు దెబ్బ

శ్రీ మధురాంతకం రాజారాం

[illegible] వాళ్ళు! అయితే నేం [illegible] ఆలోచించేదేనా [illegible] ఎక్కడికి తీసుకెళ్ళి [illegible] ఇవ్వడానికి సిద్ధపడుతుంటారు వీళ్ళు.

ఈ యువతి పాపం ఎక్కడ్నుంచి వచ్చి పడిపోయిందో పాపారావు మామయ్య.

చిరకాల పరిచయుడు కాకపోతే పాపారావు మామయ్య ఎవరో దాని! ఎవరూ పట్టిన వాళ్ళని గురించి కాదు నేను చెప్పేది! క్రొత్తవాళ్ళ పేరు! కథ! గుడిసెలో తుంగకొప్పు వెట్టుకొని, [illegible] మ్రింగుకొని ఆయన [illegible] ప్రత్యక్షమయి! కట్టిన [illegible] పిలిచి [illegible] పిలిచి [illegible] ఎలా పిలిస్తే? 'ఎవరు అయిందం మీకు? [illegible] మా అయ్య [illegible] ఉత్తరాలు వచ్చేదా?' అంటారు. కొంత పెద్దవాళ్ళు చెప్పిన [illegible] పెద్దలు పిలుపులు [illegible] పిలుపులు [illegible] పిలిచేవాళ్ళు. [illegible] పిలిచేవాళ్ళు. [illegible] పిలిచేవాళ్ళు.



ఎదురు వేదం

(శివ పేజీ తరువాయి)

యింట్లో లేదు. మధ్యలో ఎప్పుడో నడీ చప్పుడూ లేకుండా యింట్లో ప్రవేశించాడు. మాట్లాడి ఈనలి కొస్తుందనా హాల్లో నిలేసి అందుకున్నాడు.

ఇందువల్ల ఒకరోజు సమయంలో ఉభయ వాదాలనూ వినే సదవకాశం నాకు లభ్యమైంది.

''విన్నావురా రాజా! ఎవరి ప్రాణం వాళ్ళు తీసుకోజూడడముందే దాన్నే మంటారో తెలుసా? అహాయిత్య మంటారు. ఒక్క మార్కు తక్కువై పెయిలుకావడంతో తలకు తీసుకెళ్ళి రైలు క్రింద పెట్టినవాళ్ళు లేరా? వున్నారు. ఉన్నంతమాత్రాన ఏమైంది? రైలాగిపోయిందా? దానిపాటు కది అదే స్పీడులో వెళ్ళిపోయింది. అప్పటికి తన కొంపేదో అంటుక పోయినట్టు అంగలారిస్తే సరిపోయిందా? అన్నట్టు నువ్వెప్పుడైనా లారీ ఓనరు బండి తీసుకున్నవారి పేరు విన్నావా? ఆయన తన ఉపయోగ నిత్తెల్లిన సొంత యింటికే తీసుకొచ్చేసేవాడు. వాళ్ళకు వెళ్ళామే వండిపెట్టాలి. మారుమాట లేకుండా వండిపెట్టేది గూడా! లోకంలో అలాంటి యిల్లాళ్ళు లేరంటావా? అంతెందుకూ! నువుతి కుష్ఠురోగి అయిన భర్తను తట్టలో కూచోబెట్టుకుని భోంచాదాని దగ్గరకు తీసుకెళ్ళ లేదా? ఏం, ఎందుకని? ఆ కాలంలో ఎంబ్రిడ్ దొరికి వుండదనుకో! పోనీ గన్నేరు వేళ్ళు. కాదా యింత వనవాలి. లేదా బాలెడు తాడు. ఇలాంటి వేదీ దొరక్క పోయాయా?''

చిత్ర హింసలో చాలా రకాలున్నాయి. నిలువునా సిలువ వెయ్యడం నా మట్టుకు నాకు చాలా ఘోరమైన హింసగా తోస్తుంది. మనస్సు సరిగ్గా ఆలాంటి ఘోర హింసకు గురికావడమంటే ఏమిటో ఆ క్షణాన తెలిసింది.

పార్వతమ్మత్త ఆత్మహత్యా ప్రయత్నం ఫలించి వుంటేనే బాగుండునని గూడా అనిపించింది.

కానీ ఈ తెండో అభిప్రాయం కల కాలం నిలవలేదు.

తల్లి చనిపోయా తన చేరిట ఇల్లు యింటని, భూస్థితిని మా పెర్వజన్మత్తి పేరిట వ్రాసివుంది. అందుకుల్ల యిల్లాళ్ళకు అమె కంటూ ఒక సొంత బ్రతుకు వస్తుంది. పిలం పనులు మానుకోవడంకోసం అనే తప్పుడుపని నన్నే లోనే వుంచేసినట్లని వచ్చింది.

ఆ కొరుకులు గూడా అల్లిన్నంటలే! చిన్న తద్యోగాల్లోనే చేసుకుంటే గౌరవ్యంగా బతికేటట్లు నిల్చి పట్టాలు పొంది వాళ్ళు ఉన్నతోద్యోగాలు సంపాదించుకోగలిగారు.

మనంగా అక్కా చెల్లెళ్ళకు పెళ్ళి చేశారు.

భార్యా బిడ్డలందరూ యిలా తన ఆధి కారవ్యాయలో నుంచి ఆప్పిందుకోనే సరికి మా పాపారావు మామయ్యకు లోకం పైన చెప్పరానంత కసి పుట్టుకొచ్చింది. ఆమధ్య ప్రళయం వచ్చి ప్రపంచం మునిగిపోనున్నదని విని ఆదరాబాదరగా నలో పించాడో నేను చెప్పలేను.

కానీ ప్రళయం రాలేదు. కాలక్రమం దానిపాటు కది అదే స్పీడులో తరిగి పోతోంది.

పాపారావు మామయ్యకిప్పుడు పోలీస్ మెతుకులే శరణ్యం. ఎవ్వనా తంటే అరి గడం లేదు. పాపా తాగినట్లే నిద్రపట్టదు. అందుకైనా చిల్లర డబ్బులు దస్తీ. పేరాలకోసం కుదుపుకెళ్ళడానికి తగిన వస్తువేదీ యింట్లో కనిపించడం లేదు. భార్య, బిడ్డలు, లోకులు—అందరూ కలసి కుట్రపన్ని తన నలా ఏకాకిగా చేసివేశా రేమో నని అత డిప్పుడు భావిస్తూ వున్నాడు.

పాపరావు.

ఎదురేద్దం మనేది మా పాపారావు మామయ్య సృష్టించిన పెద్ద భూతం. దానికి వెయ్యలిగినంత కాలం అతడు లిండివేశాడు. ఆహారం పొరక్క పోయే సరికి యిప్పుడది తన సృష్టికర్తనైనే తిరగబడింది.

ఎవరు త్రవ్వుకున్న గోతిలో వాడే పడ తాడట! ఈ మాట మాత్రం పెద్దలు చెప్పలేదా?

నేటి మన భాష - కొన్ని అప్రామాణిక ప్రయోగాలు

కొక్కిరగడ్డ శ్రీరామమూర్తి

మన సంభాషణాలను ఇతరులకు తెలియ జేయడానికి సమం చేసే శబ్దాలేదా భాష. ఈ శబ్ద సంకేతాలు భిన్న భిన్న దశలలో వాడబడగాది విభిన్నమయిన భిన్న భిన్న భాషలుగా రూపొందినవని తెలుసును. ఒక భాషలోనే ఎన్నో ప్రాంతీయవిభేదాలుండడం కూడా చూస్తూనే వున్నాము. ఉదాహరణకు తెలుగే తీసుకుందాం. రాష్ట్రమంతటా మాట్లాడేది తెలుగే అయినా, ఇరవై జిల్లాలలోనూ ఇరవై విధాలుగా వుంటుంది. ఉత్తర లోనైతేనేమి, దాటుక చేసే పద జాలంలోనైతేనేమి ఈ భేదం స్పష్టంగా కనిపిస్తూనే వుంటుంది. 'దేశ సాభ్యాతి భాషణమ్' అన్నట్లు భాషనుబట్టి ఫలానా జిల్లావాడని సులువుగా పోల్చేయవచ్చు. అంతేకాదు — మాట తీరునుబట్టి వ్యక్తియొక్క చదువూ, సంస్కారమూ, సభ్యతలను తెలియగా అందనా వేయవచ్చును. 'ఏ గూటి చిలుక ఆ గూటి పలుకు పలుకు తుందన్న' సామెత వుండనే వుంది కదా!

చిన్నప్పటినుంచీ అలవాటైన భాషే అయినా తమ తమ భావాలను స్పష్టంగా, నిర్దుష్టంగా, సమగ్రంగా ప్రకటించగల నేర్పు అందరికూ వుండదు. కవితమైన భాషాజ్ఞానం లేకపోతే మన సంగీత భావాలకు సమగ్రమైన రూపాన్ని యివ్వ లేము సరికదా ఒక్కొక్కప్పుడు నవ్వులపాలు కావలసి వస్తుందికూడా.

ఒక కాలేజీలో పనిచేస్తున్న లెక్చరరు ఒకామెకు ట్రాన్స్‌ఫర్ అయిందిట. ఆ కాలేజీలని విద్యార్థులు అందరూ పిడ్కోలు సమావేశాన్ని ఒకటి ఏర్పాటుచేసి, అందులో ఆమెను సంగం సత్కరించి మరీ పిడ్కోలు చెప్పారు. ఒక కవికుమారుడు 'సంవర్తాలను' భక్తిపూర్వకంగా సమర్పించాడు. చెప్పుకోవలసినదంతా ఇక్కడే వుంది. ఆ కవికుమారు డామెను ప్రశంసిస్తూ, 'అమ్మలా, గురువుగా! నిన్ను నభి షతింతు' అన్నాడాట నవ్వులో. 'గురువు' పుంలింగ మనిన్నీ, 'గురువిణి' స్త్రీలింగమనిన్నీ అను కొన్నా డతడు. కాని, 'గురువిణి' అంటే 'గర్భవతి' అని మాత్రమే అర్థం. (పాపి, అలా సరిగ్గా పట్టుకుందామన్నా ఆమె కప్పటికి పెళ్ళి కాలేదు). ఇటువంటివే ఎన్నో సంఘటనలు మన అనుభవంలోకి వస్తూనే వుంటాయి. 'మన దేశనాయకులలో నెహ్రూ శిరోమణి వంటివాడు' అని వ్రాయబోయి, 'శిరోజము వంటివాడు' అని కాంపోజిషన్‌లో వ్రాసి దెబ్బలు తిన్నా డొక విద్యార్థి. తన 'శిలావిగ్రహాన్ని'ఆవిష్కరించ మనబోయి, 'జవిష్కరించమన్నా' డొక అప్పుడు.

అలాకాక బహుళంగా చేయబడుతూ వున్న కొన్ని తప్పుడు ప్రయోగాలను పరిశీలిద్దాము.

తె. సవరీతము:— 'ఈ సంవత్సరం చలి మరీ విపరీతంగా వుంది' 'రాత్రల్లా విపరీతమైన తలనొప్పి జ్వరంతో బాధపడ్డాను'. 'జనాభా విపరీతంగా పెరిగి పోతోంది' అని యీవిధంగా, 'అ కవము,' లేక 'హెచ్చు' అన్న అర్థంలో నే దీనిదాన్ని ఎక్కువగా వాడుతున్నారు. 'విపరీతము' యొక్క అర్థము అది కానేకాదు. తారుమారు' లేక, 'అపకవము' అని దీని అర్థము. ఉదాహరణకు —

ఉ. నిండు మనంబు నవ్య సన
సీత సమానము పల్కు దారుణా
ఖండల శస్త్రతుల్యము జ
గన్నుత, విప్రులయందు నిక్క విన
ర్యుడును రాజులందు విప
రీతము గావున విప్రుడోపు నో
పం డతి శాంతుడయ్య, నర
పాలుడు శావము గ్రమ్మరింపగన్.
(సు భారతము, అది. ఉదంకోపా—
ఖ్యానము)

(విప్రుల మనస్సు వెన్నవంటిది. వాక్కు వజ్రము వంటిది. రాజులయం దిది తారుమారుగా వుంటుంది. అంటే మనస్సు వజ్రము వలెనూ, వాక్కు వెన్నవలెనూ వుంటుందన్నమాట. కాబట్టి బ్రాహ్మణుడు తన శాపాన్ని మరి రించగలడు. రాజు మరలించలేడు)

ఇక్కడ 'విపరీతము' అంటే 'అపకవము అని అర్థంకాదు గదా? అలాగే 'వినాశకాలే విపరీతబుద్ధి:' — అన్న అర్థ క్తిని చూడండి. మంచిని మంచిగానూ, చెడును చెడుగానూ సాధారణంగా చూపిస్తుంది బుద్ధి. అదే వినాశకాల మాసన్నమైనప్పుడు మంచిని చెడుగానూ, చెడును మంచిగానూ (తారుమారుగా) చూపిస్తుందన్నమాట. శ్రీ. సాక్షరా: విపరీతా శ్చేత్ రాక్షసా ఏవకేవలం సరసో విపరీతశ్చేత్ సరసత్వం న ముంచతి.

'సాక్షరా:' అన్న పదాన్ని తారుమారుగా ఉచ్చరిస్తే 'రాక్షసా:' అ తుంది. 'సరస:' అన్న పదాన్ని తారుమారు చేసినా 'సరస:' అనే అవుతుంది, కాని మారదు. 'సాక్షరా:' అనగా అక్షరములు గలవారు, అనగా విద్యాధికులు తారుమారైతే రాక్షసులై పోతారు. సరసుడు తారుమారైనా సరసుడు పేరు పెట్టబడు.'అని సమర్థంగా చెప్పబడింది. ఈ పదమల్కారంలో ప్రస్తుతం మనకు సంబంధంలేకపోయినా, విపరీత శబ్దం ఏలర్థంతో ప్రయోగింపబడిందో చక్కగా తెలుస్తుంది.

2. సభికులు:—ఈపదం పరిపూర్ణంగా మారిపోయింది.' 'సభికుల కరతాళధ్వనుల మధ్య ఫలానావారు తమ ఉపన్యాసాన్ని ముగించారు.' 'సభికులు కొంతమంది లేచి పోలులోనుండి నిష్క్రమించారు'— అని యీవిధంగా 'సభానుడులు,' లేక 'సభాస్తారులు' అన్న పదానికి పర్యాయపదంగా నేడు ఈపదాన్ని వాడేస్తున్నారు. అసలు 'సభికుడు' అంటే 'జూదమాడించువాడు' అనే అర్థం. 'సభికః దూతకారకః' అని అమరము.

3 ఘటికుడు:— 'అబ్బో, మీవాడు మహా ఘటికుడండోయ్', 'ఘటికుడివిరా అబ్బాయ్! మొత్తం మీద సాధించావ్' అని యీవిధంగా ఈ పదాన్ని 'సమర్థుడు' అన్న అర్థంలో చాలామంది వాడుతున్నారు. కాని, 'ఘటికుడు' అంటే (ఘటములతో) నీళ్ళు మోయువాడు' అని అర్థం. అయితే పై సందర్భాలలో 'ఘటకుడు' అన్నది వాడ వలసిన పదము.

4 ప్రమాదము:— 'రైలు ప్రమాదము,' 'అగ్నిప్రమాదము' అని ఈవిధంగా దుర్ఘటన(ఏక్సిడెంట్) అన్న అర్థంతో ఈ 'ప్రమాదము'ను తరచువాడుతున్నారీనాడు. నిజానికి 'ప్రమాదము' అంటే 'పొరపాటు' అని మాత్రమే అర్థం. అయితే ప్రమాదము (పొరపాటు) వలననే దుర్ఘటన (ఏక్సిడెంట్) జరుగుతుంది. అంతమాత్రంచేత ప్రమాదము అంటే ఏక్సిడెంట్ అని అన కూడదుగదా. 'ప్రమాదో దీమతా మపి'— అన్న వామడి యొక్క అర్థాన్ని గమనించండి. 'దీమంతులకు కూడా పొరపాటు వస్తుంది' అనే కదా?

శ్రీకృష్ణుడు అర్జునునకు తన విశ్వరూపాన్ని ప్రదర్శించినపుడు అర్జునుడాయన మహత్వాన్ని తెలిసికొని గడగడ వణికిపోతూ —

శ్లో. ''సఖేతి మత్వా ప్రసభం యదుక్తం,
హేకృష్ణ! హే యాదవ, హే సఖేతి
అజానతా మహిమానంతవేమం
మయా ప్రమాదాత్, ప్రణ
యేన వాపి.
(గీత 11—41)

(ఈ నీ మహిమను తెలియనివాడనై, మిత్రుడవేగదా అని స్నేహంవలనో, పొరపాటు వలననో,కృష్ణా, యాదవ, సఖా— అని పరియాచకాలాడాను. ఈ నా అపచారమును క్షమింప వేడుకొంటున్నాను) అని అంటాడు.

''క్షుద్రుండయ్యు, జిరవరిచయంబుచే జ్ఞాతమర్మం డగువా డెంతవానినే నిందరి నేవి సాధించుట సుకరంబై యుండును. ఏవారికేని నొకప్పుడు గాకుండిన నొకప్పుడు ప్రమాదము వాటిల్లకుండునే?''
(నీతిచంద్రిక, మిత్రభేదము)

అన్న సందర్భంలో కూడా ప్రమాదమంటే పొరపాటనే అర్థము.

5. ఉచితము:— 'పెద్ద డబ్బా కొన్న వారికి ఒక స్టీలు పెంచా ఉచితము' అనో, 'వీరికు ఉచితముగా వైద్యము చేయబడును' అనో, ఈ విధంగా 'వెల లేకుండా' అన్న అర్థంలో ఈ 'ఉచితము' అన్న పదము ఎక్కువగా వాడుకలో వుంది. ఈమాటకు కేవలము 'తగినది' లేక 'అర్హమైనది' అనియే అర్థం. 'సమయోచితము' (సమయమునకు తగినది), 'సందర్భోచితము' (సందర్భమునకు తగినది), 'వయోచితము' (వయస్సునకు తగినది), 'ఉచితాసనము' (అర్హమైన ఆసనము) 'ఉచిత సత్కారము' (అర్హమైన సత్కారము) — మొదలైనవే నిర్దుష్టమైన ప్రయోగములు.

'అందివచ్చిన అనలు వంట' — శ్రీ రావు వెంకటరావు

6. మర్యాద:— ఈ పదానికి 'సత్కారము' అన్న అర్థం వాడుకలో హెచ్చుగా వుంది. 'చాలా మర్యాద చేశారు' 'ఫీజేమన అంటాడనపోతే దేం మర్యాదగా ఉంటుంది?' అని. యీవిధంగా అనేస్తూ వుంటారు. అసలీ మర్యాద' అన్న పదానికి 'హద్దు', 'పరిమితి'అని అర్థం. 'మర్యాద మీరి మాట్లాడకు'. 'మర్యాద తెలుసుకుని మరీ వ్యవహరించాలి'— మొదలైనవిధంగా ప్రయోగించబడే శిష్టము.

7. విరామము:— 'సందు చేసుకున్న వుటికలంటే 'విరామంగా వుంది' అనో, 'చప్పుచెక్కు తింటే విరామపెడుతుంది' అనో ఈవిధంగా 'లిఖ్పు' లేక 'వాంతియ గ సన ట్టు ం డుట' అనే అర్థంలో ఈ 'విరామ' పదాన్ని ఎక్కువగా వాడడం గమనిస్తుంటాము. ఈ పదానికి 'మార్పు' అని అర్థము. ఈ ఉదాహరణమును తిలకించండి:

శ్లో. ప్రత్యర్థి భూతా మపి తాం
సాదేః
తుల్యాసమానాం గిరిశో
ప సమేనే
విరామహేతు సతి విక్రియంతే
యేషాం న చేతాంసి తథైవ ధీరాః
(కుమార సంభవము 1—59)

తపస్సు చేసుకుంటున్న శివుని సేవించ దానికి పార్వతి తన తండ్రిచే నియమింపబడింది. ఆ సమయంలో ఆమె తనకు ప్రత్యర్థియే. (ఎందువలనంటే, త్రిజగన్మోహనమైన ఆమె సౌందర్యము ఏ క్షణంలోనైనా తన తపోదీక్షను పడగొట్టేయగలదు.) అయినప్పటికీ,ఆమె ననుమతించాడు శివుడు —(మనస్సును) మార్చివేసే హేతువులున్నప్పుడు ఎవరి మనస్సులు మారిపోకుండా (చలించకుండా) ఉంటాయో వారే ధీరులు.

తత్సమపదాలను ప్రకృతులనీ, తద్భవ పదాలను వికృతులనీ అంటారని మనకు తెలుసును. ప్రకృతి సిద్ధమైన పదము వర్ణలోప, వర్ణాగమ, వర్ణాదేశ,వర్ణవ్యత్యయములుగా వికారము (మార్పు) ను పొంది, వికృతులౌతా యున్నమాట.

8. ఉద్యోగము:— ఏదో ఒక సంస్థలో నెలకు కొంత జీతంమీద పనిచెయ్యడానికి 'ఉద్యోగ'మని ఈనాడు చలామణీలో వున్న అర్థం. అలాచేసేవాడు 'ఉద్యోగి' లేక 'ఉద్యోగస్తుడు' అనిపించుకొంటాడు. బతే, ఈ ఉద్యోగ పదానికి 'ప్రయత్నము' అని అర్థం. 'పాండవోద్యోగములు' అంటే 'పాండవుల సర్వీస్ సర్టిఫికేట్స్' అని అర్థం చెప్పవలసి వస్తుంది. ఇప్పటి అర్థంలో అయితే తమ రాజ్యభాగంకోసం, అరణ్యాజ్ఞాత వాసాల అనంతరం పాండవులు చేసిన ప్రయత్నములన్నమాట. అదే ఉద్యోగపర్వము. 'ఉద్యోగినం పురుష సింహ మాసైతి లక్ష్మీ .....' అని భర్తృహరి చెప్పినదానికి కూడా 'ప్రయత్న(క్రియా)శీలుడైన పురుషుణ్ణి సంపద వరిస్తుంది' అని అర్థం. 'ఉద్యోగం పురుష లక్షణమ్' అన్నా ఇదే — గుమస్తాగిరీ కాదు.

9. ఆగ్రహము: 'అమాటలకి వాడికి అరికాలి వంట నెత్తికెక్కి ఆగ్రహోదేశంతో గొడ్డును బాదినట్లు బాదేశాడు' అని యీ విధంగా ఈ ఆగ్రహ పదాన్ని 'కోపం' అన్న అర్థంలో వాడడం చూస్తున్నాము. అసలీ పదానికి 'పట్టుదల' అని అర్థము. 'సత్యాగ్రహము' అన్న పదానికి 'సత్యసంధుడు కోపము' 'అని అర్థం చెప్పవచ్చునా? 'సత్యమునందు పట్టుదల' అనియే దాని అర్థము. ఎలాగే 'అనన్యైవ విక్షేణ విజయి నాభవితవ్యమితి నాస్మాకి మాగ్రహ:' (తనక్షమే గెలవాలి అని నా పట్టుదలకాదు) అని ప్రయోగం.

10. ఆలస్యము:— 'అరగంట ఆలస్యంగా వచ్చింది రైలు' అనో, 'ఈవేళ నుంచీ ఆలస్యంగా వస్తే వూరుకొనేది లేదు' అనో ం యీవిధంగా 'కాలాతీతమగుట' అన్న అర్థంలో ఈపదం నేడు వాడుక చేయబడుతోంది. అసలు 'ఆలస్యమంటే, ఆలస భావము,' లేక 'మెతకతనము' లేక 'మందకొడితనము' అని అర్థము.

శ్లో. తమస్త్వజ్ఞానజం విద్ధి మోహనం
సర్వదేహినామ్
ప్రమాదాలస్య నిద్రాభి స్తన్నిబధ్నాతి
భారత
(గీత 14—8.)

(అర్జునా! అజ్ఞానమతమైన మోహమే సర్వదేహులయొక్క అనోహనము. అది పొరపాటు, మందకొడితనము, నిద్రలు త బంధింపబడును.)

అలాగే 'అభిమానమంటే' ప్రేమకాదు. 'ఆత్మగౌరవము' అని అర్థం. 'అధికారమంటే 'హోదా' కాదు, 'అర్హత' లేక 'యోగ్యత'. 'అనుమానము', 'సందేహము' 'సంశయము' ఇవి పర్యాయ బోధకములు కావు.

'అయితే యివన్నీ సంస్కృత పదాలు—

(మిగతా 6వ పేజీలో)

ఎంబ్రాయిడర్ చేయబడిన అన్ని బట్టలు ఒకేలాగ వుంటాయి. కాని
హాకోబా
ఎంబ్రాయిడర్ చేయబడిన బట్టలు మీ డబ్బుకు మించిన విలువనిస్తాయి.
• ఉత్కృష్టమైన, ఆర్టిస్టిక్ ఎంబ్రాయిడరీ
• అనేక రకములలో, ఆధునిక డిజైన్లు
• మొదటి తరహా విశిష్టత, మన్నిక గల బట్టలు
• ఉత్తమమైన ఫినిష్
ఈ అన్ని విశిష్టతలవలన హాకోబా ఉన్నత స్థానములో వుంటుంది.
Kalam Bairal Rs. 340
హాకోబా ఎంబ్రాయిడర్ చేయబడిన బట్టలు, ఎంబ్రాయిడర్ చేయబడిన లేస్‌లను తయారుచేయు వీరి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు. ఫ్యాన్సీ కార్పొరేషన్ లిమిటెడ్, 16 ఎపోలో స్ట్రీట్, బొంబాయి-1
ప్రిన్సిపల్ డీలర్లు:
సెంట్రల్ స్టోర్స్, 1137, [illegible] (కె. పి.)
ఎంబ్రాయిడరీ మార్ట్, 39, బంకగల్లి, ఎం.జి. మార్కెట్, [illegible]-2.